జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## నల్లగొండ

## సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

బుధవారం 12 ఫిబ్రవరి 2025 www.prajajyothinews.com పేజీలు :10



# కులగణన చారిత్రాత్మక నిర్ణయం

- రాజకీయాల్లో నైతిక విలువలు పాటించాలి
- శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి




**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:** దేశంలో ఏ రాష్ట్రం చేయలేని విధంగా తెలంగాణ రాష్ట్రం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే నిర్వహించడం చారిత్రాత్మక నిర్ణయమని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటరు జాబితాలో ఉన్న జనాభా లెక్కలకు ప్రభుత్వ నిర్వహించిన సర్వే లెక్కలకు పొంతన లేకపోవడానికి కారణం ఒక్కొక్కరికి రెండు చోట్ల ఓటు హక్కు ఉండడమేనని, ఓటు హక్కుకు ఆధార్ కార్డుకు అనుసంధా

## ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఓట్ల లెక్కింపు చేపట్టాలి

**శాంతి భద్రతల సమస్య రాకుండా చూడాలి**
**ఎమ్మెల్సీ ఎన్నికల సాధారణ పరిశీలకులు అహమద్ నదీమ్ ఓట్ల లెక్కింపు గోదాము తనిఖీ**
**మరొకసారి కూడా తనిఖీ చేస్తానని వెల్లడి**



వివరాలు 6లో..

## అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు జిల్లా ఎస్పీ

జిల్లా వ్యాప్తంగా అక్రమ ఇసుక రవాణా జరగకుండా చెక్ పోస్టు ఏర్పాటు

చెక్ పోస్టు ఏర్పాటు చేసి నిఘా

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్



వివరాలు 6లో..



# వామ్మో కోడి..!

# కోళ్లకు బర్డ్‌ఫ్లూ..

# వైరస్

- విస్తరిస్తున్న హెచ్5ఎన్1 ఇన్‌ఫ్లూఎంజా వ్యాధి
- చికెన్ తినవద్దు.. రాష్ట్రప్రభుత్వం ఆదేశాలు జారీ

– మిర్యాలగూడ, ఫిబ్రవరి 11, (ప్రజాజ్యోతి ):–

వివరాలు 3లో..

# విచారణ అంతా గోప్యం..!

బిసి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌ను కాపాడేందుకు ఆర్‌సిఓ యత్నం.?

కాస్మోటిక్ చార్జీలనుండి ప్రిన్సిపల్ డబ్బులను వసూలు చేసిందని ఆర్‌సిఓకు చెప్పిన విద్యార్థులు

పేరెంట్స్ నుండి అభివృద్ధి పేరిట డొనేషన్లు వసూలు చేసినట్లు నిర్ధారణ

విచారణ విషయాలను వెల్లడించేందుకు సహకరించని ఆర్‌సిఓ.

వివరాలు 7లో..

నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిది



## స్థానికపోరుకు సంసిద్ధులు కండి....!

- ఎమ్మెల్యే బిఎల్ఆర్
- కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు



వివరాలు 2లో..

# మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలి

**- అశోక చక్రవర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పెన్నులు ఫ్యాడ్ల పంపిణీ**



**తుంగతుర్తి, ఫిబ్రవరి 11, (ప్రజా జ్యోతి)** పదో తరగతి పరీక్షల్లో ప్రతి విద్యార్థి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని అశోక్ చక్రవర్తి ఫౌండేషన్ అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్ అన్నారు. నూతనకల్ మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్ష రాయబోయే విద్యార్థిని విద్యార్థులకు అశోక చక్రవర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతనకల్ మాజీ సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్ రెడ్డి సహకారంతో మంగళవారం ఫౌండేషన్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్ చేతుల మీదుగా ఫ్యాడ్లు మరియు పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడ ుతూ...రాబోయే రోజుల్లో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదవాలని సూచించారు గ్రామీణ ప్రాంతంలో విద్యార్థులకు చదువుతో పాటు ఆటల్లో కూడా ముందుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మూడ్ మోహన్ నాయక్, మరికంటి అశోక్, వినోద్ నాయక్, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దశదినకర్మకు హాజరైన ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి



**తుంగతుర్తి, ఫిబ్రవరి 11, (ప్రజా జ్యోతి)** తుంగతుర్తి మండలం లోని బండ రామారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త రేగటి శివ కుమార్ మాతృమూర్తి రేగటీ సత్తెమ్మ దశదినకర్మ కు మంగళవారం మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హాజరై వారి చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, జిల్లా నాయకులు గుండ గాని రాములు గౌడ్, గ్రామ నాయకులు పులుసు ఉప్పలయ్య, ఆకారపు భాస్కర్, కొల్లూరి మహేందర్, డీలర్ ఉప్పలయ్య, డీలర్ వెంకన్న, రేగటి ఎల్లయ్య, ఉప్పుల ఎల్లయ్య తదితరులు ఉన్నారు.

## స్మశాన వాటికల అభివృద్ధి పనులు చేపట్టాలి

**- మాజీ కౌన్సిలర్ లయీక్ అహ్మద్**



**భువనగిరి,ఫిబ్రవరి 11 (ప్రజాజ్యోతి)** స్మశాన వాటికల వద్ద ఈద్గాల వద్ద మున్సిపల్ శానిటేషన్ పనులు నిర్వహించి వీధి దీపాలు ఏర్పాటు చేయాలనీ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ లయీక్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఈనెల,14వ తేదీన శుక్రవారం,షబ్ ఏ బరాత్ ముస్లిం ల యొక్క అతి పవిత్రమైన రోజు ఉందని ప్రతి ఒక్కరు జాగారం నిర్వహిస్తారని అన్నారు. భువనగిరి పట్టణం లోని అన్ని స్మశానం వాటికలను అభివృద్ధి చేసి శానిటేషన్ వీధి దీపాలు ఏర్పాటు చేయాలనీ అన్నారు. ఈ కార్య క్రమంలో నాయకులు ఎండీ మన్సూర్,సి హేచ్ రఘు బాబు,ఎండీ సల్మాన్ ఖాన్,ఎండీ అజీమ్ ఖాన్ ఎండీ యూసుఫ్ పాల్గొన్నారు.

# ప్రజలు ప్రతిపక్ష నాయకుల అపోహలు నమ్మొద్దు:ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**వలిగొండ,ఫిబ్రవరి 11(ప్రజాజ్యోతి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం చేపడుతున్న ప్రజా పాలనపై ప్రతి పక్ష నాయకులు చేస్తున్న ఆరోపణలను, అపోహలను ప్రజలు నమ్మొద్దని స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని ఆయన స్వగృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్ ఏర్పాటైన 14 మాసాలలో పేద ప్రజల సంక్షేమం కొరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతులకు 2 లక్షల రుణ మాఫీ చేసిందని, ప్రస్తుతం రైతులకు రైతుభరోసా ఎకరాకు 6 వేల చొప్పున పంపిణి చేశామని, గత ప్రభుత్వం 10 సంవత్సరాల పరిపాలనలో పేదలకు ఒక్క రేషన్ కార్డు, ఒక్క ఇల్లు ఇచ్చారా అని ప్రశ్నించారు. మన ప్రభుత్వం ఇటీవల రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, భూమి లేని పేద కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందజేయడానికి అర్హులైన వారి జాబితా రూపొందించి లబ్దిదారులకు పంపిణి చేయడానికి సన్నాహాలు చేపడుతుంటే ప్రతిపక్ష నాయకులు ప్రభుత్వం పై విమర్శలు చేసి ప్రజలను తప్పుదోవ పట్టుస్తున్నారని వారి మాటలు నమ్మొద్దని అన్నారు. భువనగిరి నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధికి బిటి రోడ్లకు, సిసి రోడ్లకు, సంగేమ్ వద్ద మూసి వంతెనకు, వలిగొండ నాగారం ముడి వంతెనపై మరమ్మతులు, సాగు నీటి కాల్వల అభివృద్ధికి సుమారుగా 700 కోట్లు నిధులు తీసుకురావడ%శీ% జరిగిందని, మందకృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణకై 30 సంవత్సరాలుగా పోరాటం చేశారని, ఎస్సీ సమస్యల పరిష్కారానికి వర్గీకరణ అమలు చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి కె దక్కిందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అధికారులు 55



రోజులు కష్టపడి పారదర్శకంగా కులఘనన చేపడితే మాజీ మంత్రి కేటీఆర్ పనిలేక తప్పుడు ప్రచారం చెందుతున్నారని ఆరోపించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీ స్థానాలు దక్కించుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ సోషల్ మీడియాను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. ఇలాంటి పరిస్థితిలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక మార్కెట్ ఛైర్మెన్ భీమా నాయక్, పాశం సత్తిరెడ్డి, చిట్టెది జనార్దన్ రెడ్డి, నూతి రమేష్, తుమ్మల యూగందర్ రెడ్డి, బాబురావు, బాతరాజు బాల్ నర్సింహా, బెలిద నాగేశ్వర్, సామ రాం రెడ్డి, బద్దం సంజీవరెడ్డి, కంకల కిష్టయ్య, చిలుగురి సత్తిరెడ్డి, బత్తిని లింగయ్య, సహదేవ తదితరులు పాల్గొన్నారు.

# స్థానికపోరుకు సంసిద్ధులు కండి....!

- **-ఎమ్మెల్యే బిఎల్ఆర్**
- **-కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుంది**
- **-అధైర్య పడొద్దు అండగా ఉంటాం**
- **-పలు గ్రామాల్లో కార్యకర్తలతో సమీక్షా సమావేశం**



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 11,( ప్రజాజ్యోతి ):** పార్టీ కోసం అంకితభావంతో పనిచేసే ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని , ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలన్నారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ). మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు మిర్యాలగూడ మండల పరిధిలోని 10 ఎంపీటీసీ స్థానాలైన ఐలాపురం, చిల్లాపురం, తుంగపహాడ్, సామ్యాగాని తండా, జప్తి వీరప్పగూడెం, వెంకటాద్రిపాలెం, చింతపల్లి,కొత్తగూడెం, లక్ష్మీపురం,గూడూరు గ్రామాలలో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలతో విస్తృతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో నెలకొన్న ప్రధాన సమస్యలను కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు. గుర్తించడం సమస్యలను జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్ ల దృష్టికి తీసుకువెళ్లి వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. కార్యకర్తలు ఎవరు అధైర్య పడద్దని ఎల్లవేళలా తాను అండగా ఉంటానని భరోసా కల్పించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు కోసం ఏ విధంగా కష్టపడి పని చేశారో తిరిగి అదే ఉత్సాహంతో స్థానిక సంస్థల్లో అఖండ విజయం సాధించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు ఎన్నికల్లో నిలబడే అవకాశం దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాయం ఉపేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కాకునూరి బసవయ్య గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిలి శ్రీనివాస్, అడవిదేవులపల్లి మండల పార్టీ అధ్యక్షుడు బాలు నాయక్, ఆయా గ్రామాల తాజా మాజీ జడ్పిటిసిలు,ఎంపీటీసీలు, సర్పంచులు,వార్డు మెంబర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# వైద్య సిబ్బంది విధి నిర్వహణలో నిర్లక్ష్యంవహిస్తే చర్యలు తప్పవు: డీఎంహెచ్ వో పుట్ల శ్రీనివాస్



**నిడమనూరు,ఫిబ్రవరి 11(ప్రజాజ్యోతి):** వైద్య సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలని, విధి నిర్వహణలో నిర్లక్ష్యం ఉంటే చర్యలు తప్పవని డీఎంహెచ్ వో పుట్ల శ్రీనివాస్ హెచ్చరించారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను మరిశీలించి ప్రజలు అందించే మందులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. 108 ద్వారా అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. ఆస్పత్రి పరిసరాలను పరిశీలించి పరిశుభ్రత పాటించాలన్నారు. అనంతరం మండలంలోని పెద్దదేవులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి ఏఎన్ఎమ్ లు, ఆశా కార్యకర్తలకు గ్రామాల్లో అందించాల్సిన వైద్య సేవలపై అవగాహన కల్పించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రభుత్వ ఆస్పత్రులను ప్రజలు సద్వినియోగం చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ కేస రవి,మండల వైద్యాధికారి డాక్టర్ శంకర్ నాయక్. డాక్టర్ ప్రియాంక, పుట్టా గోపాల్ రెడ్డి ,తదితరులు, పాల్గోన్నారు.



# వామ్మో... కోడి.....!



### - విస్తరిస్తున్న హెచ్పీఏ ఇన్ ఫ్లూఎంజా వ్యాధి
### - చికెన్ తినవద్దు.. రాష్ట్రప్రభుత్వం ఆదేశాలు జారీ

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 11, ( ప్రజాజ్యోతి ):** – ముక్క లేనిదే.... ముద్ద దిగని భోజన ప్రియులను ... కొత్తగా కోళ్ల కు వచ్చిన వ్యాధి బెంబేలెత్తిస్తుండగా... కల్లీకి రెండు మూడు వెలసిన కోళ్ల దుకాణ యజమానులు దుకాణాలు మూసివేసే పరిస్థితి... రెండు తెలుగు రాష్ట్రాలలో నెలకొంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కోళ్లకు సోకుతున్న హైలీ పాతోజెనిక్ ఏవియన్ ఇన్ ఫ్లూఎంజా వైరస్(హెచ్పిఎఐ) సోకుతున్న తరుణంలో అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ ప్రభుత్వం అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు నిర్దేశిస్తు మెమో నంబర్ 493/ఏహెచ్ – 11/2025– 3 ఈ నెల 8న పశుసంవర్ధక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి సభ్యసాచి ఘోష్ జారి చేశారు. ఇప్పటికే హెచ్పీఏఐ వ్యాధి తెలంగాణ, ఏపీలకు వ్యాపించినట్లు ప్రభుత్వం గ్రహించి ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ ఆదేశాలు అన్ని ప్రభుత్వ శాఖలకు పంపించారు. దీంతో అధికారులు అప్రమత్తమై జిల్లాలోని అంతర్రాష్ట్ర చెక్ పోస్టులను అప్రమత్తం చేశారు. పౌల్ట్రీ ఫారం నిర్వాహకులకు,



అమ్మకందార్లకు ఈ విషయంలో అవగాహన కల్పించాలని కోరారు. కోళ్ళు చనిపోతే తెలపాలని, వాటిని పూడ్చి పెట్టాలని కోరారు. పోలీసు, వైద్యారోగ్య, పశుసంవర్ధక, అటవీ శాఖల అధికారులు వివిధ స్థాయిలలో సమావేశం నిర్వహించాలని వ్యాధి నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశాల్లో పేర్కొన్నారు. కోళ్ల సరఫరా వాహనాలు జిల్లాలోకి రాకుండా చర్యలు తీసుకుంటున్నారు. దీంతో వాడకు పోటాపోటీగా వెలిసిన కోళ్ల దుకాణాలు, మాంసం వ్యాపారులు తమ షాపులు మూసివేసే పరిస్థితి ఉత్పన్నం అవుతుందని బెంబేలు పడుతున్నారు.

# పశువుల దొంగతనాలకు పాల్పడుతున్న ముఠా అరెస్టు



**మల్లేపల్లి, ఫిబ్రవరి 11, (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన బొడ్డుపల్లి యాదయ్య తన యొక్క రెండు ఆవులను వ్యవసాయ కొట్టంలో కట్టివేయగా అదే రోజు రాత్రి గుర్తు తెలియని దొంగలు వాహనంలో వచ్చి ఆవులను దొంగలించారని కొండమల్లేపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేయనైనది. ఇట్టి కేసును చాలెంజింగ్ తీసుకొని ఏఎస్పీ దేవరకొండ, సి ఐ కొండమల్లేపల్లి, గార్ల ఆధ్వర్యంలో ఎస్ ఐ కొండమల్లేపల్లి వారి సిబ్బంది సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా నేరస్తులను గుర్తించినారు. ఈరోజు వాహనాల తనిఖీల్లో భాగంగా కొండమల్లేపల్లి చౌరస్తాలో నేరస్తులను పట్టుబడి చేసి విచారించగా వీరి వద్ద నుండి ఏడు గేదెలు మరియు రెండు ఆవులు లను స్వాధీనపరచుకున్నారు. వాటి విలువ సుమారు 6 లక్షల రూపాయలు. వారిని విచారించగా ఇట్టి నేరస్తులు డిండి, దేవరకొండ, యాచారం మరియు కొండమల్లేపల్లి ప్రాంతాలలో పశువులను దొంగిలించినట్లుగా ఒప్పుకున్నారు. ఎస్సై రామ్మూర్తి తెలిపిన వివరాల ప్రకారం నిందితులను అరెస్టు చేసి రిమాండ్కు తరలించడమైనది. ఇట్టి కేసును దేవరకొండ ఏఎస్పి , మేడం గారి పర్యవేక్షణలో కొండమల్లేపల్లి సిఐ ధనుంజయ, ఎస్ఐ రామ్మూర్తి మరియు వారి సిబ్బంది హెము నాయక్ , భాస్కర్, మాజిద్ మరియు రమేష్ చాకచక్యంగా వ్యవహరించి నిందితులను పట్టుకున్నారు. దేవరకొండ ఏఎస్పీ గారు ఇట్టి కేసులో ప్రతిభ కనబరిచిన ప్రతి ఒక్కరిని అభినందించారు మరియు రివార్డులు అందజేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యం గా కృషి చేయాలి

### - ఎన్ ఎస్ యు ఐ మండల నాయకుల సమావేశం
### - మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి

**చౌటుప్పల్, ఫిబ్రవరి 11 ( ప్రజా జ్యోతి )** స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ఎన్. ఎస్. యు. ఐ నాయకులు కృషి చేయాలని మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం చౌటుప్పల్ లోని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ వ్యక్తిగత కార్యాలయంలో ఎన్. ఎస్. యు. ఐ నాయకుడు పోతగాని శివ ఆధ్వర్యంలో ఎన్. ఎస్. యు. ఐ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ జెడ్పిటిసి చిలుకూరు ప్రభాకర్ రెడ్డి,యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దగోని మౌనిక గౌడ్ లు హాజరై మాట్లాడారు... కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పని చేస్తూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నిర్ణయించిన అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసి చిలుకూరి



ప్రభాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్ర సేన రెడ్డి, మండల అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపల్ కాంగ్రెస్ నాయకుడు మొగుదుల రమేష్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి పెద్దగోని మౌనిక రమేష్ గౌడ్, మండల యూత్ అధ్యక్షులు రాచకొండ భార్గవ్, కంచర్ల రామ్ రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ మునుగోడు నాయకులు పోతగాని శివ గౌడ్,యానాల్ నరేందర్ రెడ్డి,దాకోజ్ అజయ్,కానుక మధు, పున్న శివ ముజాహిద్, శ్రీధర్,గోపి, ప్రశాంత్,శ్రీకాంత్, శ్రీశాంత్, హరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి భవనాలకు మరమ్మతులు చేయాలని పంచాయతీ కార్యదర్శులకు కలెక్టర్ ఆదేశాలు....!

### - ఐసిడిఎస్ పిఓ మమత

**మిర్యాలగూడ,ఫిబ్రవరి 11, ( ప్రజాజ్యోతి ):** – మిర్యాలగూడ సమీకృత శిశు, మహిళా సంక్షేమ (ఐసిడిఎస్) అర్బన్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి భవనాలకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా మరమ్మత్తు పనులు గ్రామపంచాయతీ కార్యదర్శుల అధ్వర్యంలో అత్యవసరంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించినట్లు మిర్యాలగూడ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత మంగళవారం విలేఖరులకు తెలిపారు. సంగారెడ్డి జిల్లాలో అంగన్వాడి భవనం పెచ్చులూడిన సంఘటనతో అప్రమత్తమై మరమ్మతులు చేయాల్సిన భవనాలను గుర్తించాలని ఆదేశించడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా ఇప్పటికే మిర్యాలగూడ ప్రాజెక్టులో 34 భవనాలను గుర్తించినట్లు ఆమె తెలిపారు. వాటిలో 32 భవనాలకు చిన్నపాటి మరమ్మత్తులు, 2 భవనాలకు స్లాబు ఇనుప చువ్వలు కనిపించేలా వున్నాయని మేజర్ పనులు త్వరలో చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారని ఆమె తెలిపారు. త్వరలో పనులు ప్రారంభమవుతాయన్నారు.



## జేఈఈ మెయిన్స్ సెషన్ ఫలితాలలో రేస్ ప్రభంజనం









**కోదాడ టౌన్, ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి ):** జాతీయస్థాయిలో ఇంజనీరింగ్ కోర్సుల ప్రవేశాల కొరకై జరిగిన జేఈఈ మెయిన్స్ సెషన్ఫలితాలు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ మంగళవారం ప్రకటించింది. ఈ ఫలితాలలో కోదాడ రేస్ ఐఐటీ మెడికల్ అకాడమీ విద్యార్థులు ర్యాంకుల పరంగా ప్రభంజనం సృష్టించారు. 100 పర్సంటేలుకు గాను కళాశాలకు చెందిన ఎస్. దీక్షిత 98. 79, పి. సూర్య ప్రకాష్, 98. 43, ఎస్ డి హుజఫా 98. 34, టి. రోహిత్ రెడ్డి 98. 02సాధించారు. ఈ సందర్భంగా అకాడమీ చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి మాట్లాడుతూ మూడు జిల్లాల స్థాయిలో కార్పొరేట్ విద్యను అందిస్తూ ఎందరో విద్యార్థులను గత ఎనిమిది సంవత్సరాల నుండి రేస్ అకాడమీ నుండి ఐఐటి, ఎన్ఐటి, కళాశాలలో ఎందరో విద్యార్థులు సీట్లు పొందే విధంగా విద్యను అందిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులను, తల్లిదండ్రులను, అధ్యాపకులను ప్రత్యేకంగా అభినందించారు.. ఈ కార్యక్రమంలోప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న గోవుల పట్టివేత నలుగురిపై కేసు నమోదు



**మల్లేపల్లి,ఫిబ్రవరి 11, (ప్రజా జ్యోతి)** కొండమల్లేపల్లి మండల పరిధిలోని చింత చెట్టు తండా గ్రామ పరిధిలో గల జేత్య తండా నుండి మంగళవారం తెల్లవారు జామున నాలుగు గంటల సమయంలో అక్రమంగా తరలిస్తున్న గోవులను పోలీసులు పట్టుకున్నారు. హనుమంతు, గణేష్, జహంగీర్, గణేష్ అనేవ్యక్తులు కొండమల్లేపల్లి చౌరస్తా మీదుగా బొలెరో వాహనంలో 10 గోవులను విచక్షణారహితంగా పడవేసి హైదరాబాదు కళేబరాలకు తరలిస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు స్థానిక చౌరస్తాలో పోలీసులు తనిఖీలు చేసి అట్టి గోవులు ఉన్న బొలెరో వాహనాన్ని పట్టుబడి చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. ఇందులో ముఖ్యంగా గత సంవత్సరం నుంచి గణేష్ అనే వ్యక్తి ఇదే దందను కొనసాగిస్తున్నట్టుగా సమాచారం. వీళ్లకు సంతలో ఉన్న వ్యక్తులతో పరిచయాలు ఏర్పడి సంతలో ముఖ్యంగా ఉన్న వ్యక్తితో సంబంధం ఉండి హైదరాబాద్ కలేబరాలకు తరలిస్తున్నట్టుగా సమాచారం. పట్టుబడ్డ సదరు వ్యక్తులపై కేసు నమోదు చేసి అట్టి గోవులను వెల్దండ గోశాలకు తరలించినట్లు స్థానిక కొండమల్లేపల్లి ఎస్సై రామ్మూర్తి తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయురాలు మృతి



**అడ్డగూడూర్ ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి)** అడ్డగూడూర్ మండల పరిధిలో గల చౌళ్ళ రామారం గ్రామం బొడ్డు గూడెం మధ్యలో గల నూతనంగా ఏర్పాటు చేస్తున్న టోల్ గేట్ వద్ద రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయురాలు గుర్తు తెలియని వాహనం ఢీకొని మరణించడం జరిగింది, మహిళా తలపై నుండి వాహనం వెళ్లడంతో తల మొత్తం నుజ్జు నుజ్జు అయిన వైనం, వివరాల్లోకి వెళితే మృతురాలు మోత్కూర్ మండలం దాచారం గ్రామంలోని పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలుగా పనిచేస్తుంది, మంగళవారం నాడు అడ్డగూడూర్ ఎంఈఓ ఆఫీసు నందు స్కూల్ కాంప్లెక్స్ సమావేశ%శీ% కి ఉదయం తన సొంత ద్విచక్ర వాహనం పై బయలుదేరడం జరిగింది ఈ క్రమంలో బొడ్డుగూడెం, చౌల్లరామారం, గ్రామాల మధ్యన ఏర్పాటు చేస్తున్నటువంటి నూతన టోల్గేట్ వద్ద ప్రమాదానికి గురై మరణించడం జరిగింది. మృతి చెందిన ఉపాధ్యాయురాలు పేరు ఎండి కుదసియా జబీనా బేగంవయసు 54, మృతురాలికి భర్త,ముగ్గురు కుమార్తెలు, ప్రస్తుతం దాచారం గ్రామంలోనే నివాసం ఉంటున్నారని మృతురాలి భర్త ఇచ్చిన కంప్లైంట్ ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అడ్డగూడూరు ఎస్ ఐ డి నాగరాజు తెలిపారు.

## గోపలాయపల్లి నేటి నుండి బ్రహ్మోత్సవాలు



**నార్కట్ పల్లి ఫిబ్రవరి 11( ప్రజా జ్యోతి ):** శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవస్థానంలో నేటి నుండి ఈనెల 17 వరకు బ్రహ్మోత్సవాల నిర్వహించినట్లు దేవాలయ చైర్మన్ కోమటిరెడ్డి మోహన్ రెడ్డి తెలిపారు. గోపలాయపల్లి గుట్ట పైన దేవస్థానంలో నేడు మంగళవారం ధ్వజారోహణము, గరుడ ముద్ద, 12 బుధవారం స్వామి వారి ఎదుర్కోలు, కళ్యాణ మహోత్సవం, 13న స్వామి వారి గరుడ సేవ, 14న హనుమంత సేవ, 15న గ్రామోత్సవం, రథోత్సవం, 16న చక్రతీర్థం, దినోత్సవం, 17న శతకల అభిషేకం, ధ్వజారోహణం, ఉత్సవాల ముగింపు ఉంటున్నదని, బ్రహ్మోత్సవాలకు అధిక సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి ఆశీస్సులు పొందాలని దేవాలయ చైర్మన్ కోమటిరెడ్డి మోహన్ రెడ్డి తెలిపారు

## పెళ్లిరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం



**నార్కట్ పల్లి ఫిబ్రవరి 11 ( ప్రజా జ్యోతి ):** మండల కేంద్రంలో ప్రతినిత్యం అన్నంతో అలమటిస్తున్న నిరుపేదలకు, మరియు బాటసారులకు, అలాగే మతిస్థిమితం లేకుండా తిరుగుతున్న నిరుద్యోగులకు నేనున్నానంటూ ముందుకు నడుస్తున్న మనం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సోమవారం నార్కట్పల్లి పట్టణ కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త జాల సైదులు మంజుల దంపతులు, వంద మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు దైద నాగరాజుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## నల్గొండ హజ్ సొసైటీ ఆధ్వర్యంలో పవిత్ర మక్కాయాత్ర శిక్షణ క్యాంపు



**భువనగిరి,ఫిబ్రవరి 11 (ప్రజాజ్యోతి )**ఉమ్మడి నల్గొండ జిల్లా నుంచి పవిత్ర,మక్కా యాత్రకు వెళ్తున్న యాత్రికుల కోసం నల్గొండ హజ్ సొసైటీ ఆధ్వర్యంలో ఈనెల 16 ఆదివారం నాడు ఉదయం 9 గంటలకు నల్గొండ పట్టణం లోని,హజ్ హౌస్,గ్రీన్ ల్యాండ్ హోటల్,పక్కన మజీద్ అన్సార్ వద్ద శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని హజ్ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి,అఫ్జల్ఉద్దీన్ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఈ శిక్షణ కార్యక్రమం,మౌలానా ఇసనుద్దీన్,హజ్ కమిటీ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడి అధ్యక్షతన జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు పవిత్ర,మక్కా యాత్రకు వెళ్తున్న వారికి శిక్షణ ఇస్తారని తెలిపారు. కావున ఉమ్మడి నల్గొండ జిల్లా నుంచి మక్కా యాత్రకు వెళ్తున్న ప్రతి ఒక్కరూ ఇట్టి అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## సలికంటి సత్యం కుటుంబానికి పరామర్శ



**నిడమనూరు , ఫిబ్రవరి 11(ప్రజాజ్యోతి):** నిడమనూరు మండలంలోని ముకుందాపురం గ్రామానికి చెందిన సలికంటి సత్యం తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. దీంతో మంగళవారం రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు ఎడవెల్లి వల్లభ రెడ్డి ముకుందాపురంలో సత్యం ఇంటికి వెళ్లి తండ్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, కొండా శ్రీనివాస్ రెడ్డి, మంజూల శ్రీనివాస్, పార్టీ కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించే వరకు పోరాడుతాం

### - ఎస్ఎఫ్ఐ నాగార్జునసాగర్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు నల్లబెల్లి జగదీష్, కొరే రమేష్




**తిరుమలగిరి (సాగర్), ఫిబ్రవరి 11, (ప్రజాజ్యోతి):** విద్యారంగ సమస్యలు పరిష్కరించే వరకు పోరాడుతామని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నాగార్జునసాగర్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు నల్లబెల్లి జగదీష్, కొరే రమేష్ లు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన మండల మహాసభకు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నాయని విద్యార్థులకు అందవలసిన స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిల విడుదల చేయకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతూ ఉందని అన్నారు. విద్యార్థుల పైన సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో ఉన్నటువంటి కస్తూర్బా పాఠశాలకి సొంత భవనం లేక విద్యార్థులు అద్దె భవనంలో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. విద్యార్థులకు సొంత భవనం అందించలేదు బీసీ బాలురా హాస్టల్ కి కూడా సొంత భవనం లేక అద్దె భవనంలో ఉంటున్న పరిస్థితి నెలకొంది వీరికి వెంటనే సొంత భవనాలు నిర్మించి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. అధికారంలోకి రాకముందుకు రేవంత్ సర్కార్ విద్యా వైద్యంపై ప్రత్యేక దృష్టి పెడతామని చెప్పిన ముఖ్యమంత్రి కనీసం ఇంతవరకు తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి ని కేటాయించకపోవడం సిగ్గుచేటనీ అన్నారు. గత ప్రభుత్వం గొప్పలు చెప్పి పేద మధ్యతరగతి విద్యార్థులకు మధ్యాహ్న భోజన అందిస్తామని చెప్పి మర్చిపోయిందని మండిపడ్డారు. ఈనెల 19, 20 తేదీలలో నల్గొండ జిల్లా కేంద్రంలో నిర్వహించే జిల్లా మహాసభలో నల్గొండ జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం కోసం నల్గొండ పట్టణ కేంద్రంలో జరిగే 45వ మహాసభలను జయప్రదం చేయాలని అన్నారు. అనంతరం నూతన అధ్యక్ష కార్యదర్శి లను ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా దత్తు, తేజ, దివ్య, కీర్తన కార్యదర్శులు గా నవీన్, అధ్యక్షులు గా సాయి లను ఎన్నుకోవడం జరిగింది. కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు వేములకొండ పుల్లయ్య, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు జటావత్ రవి నాయక్, సిఐటియు తిరుమలగిరి మండల కార్యదర్శి షేక్ చాంద్ బాషా, వర్షిత్, అంజి, శివ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 15న సంత్ సేవలాల్ జయంతి వేడుకలు

### - సబ్ కలెక్టర్

### అఖిల పక్ష బంజారా నాయకులతో సమావేశం



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 11,( ప్రజాజ్యోతి ):** ఈనెల 15న మిర్యాలగూడలో అధికారికంగా జరిగే సంత్ సేవలాల్ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ కోరారు . మంగళవారం స్థానిక సబ్ డివిజనల్ కార్యాలయంలో సంత్ సేవలాల్ జయంతి ఉత్సవాల నిర్వహణ విషయమై బంజారా సంఘ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. బంజారాలు అత్యంత వైభవంగా జరుపుకునే సేవలాల్ జయంతి వేడుకలకు బంజారా ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ప్రభుత్వం జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తుందని అందుకు అవసరమైన నిధులను మంజారు చేసిందని తెలిపారు. మిర్యాలగూడలో మండల పరిషత్ కార్యాలయం నుండి క్యాంప్ లోని బంజారా భవన్ వరకు జరిగే ర్యాలీ లో బంజారాలు భారీ సంఖ్యలో పాల్గొనాలని కోరారు. అనంతరం బంజారాల ఆచారాలకు అనుగుణంగా మహా బోగ్ బండార్ కార్యక్రమం వుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కె. హరిబాబు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ధీరావత్ స్కైలాబ్ నాయక్, ధనావత్ సిద్దు నాయక్, మాజీ ఏఎంసీ చైర్మన్ ధనావత్ చిట్టిబాబు నాయక్, ఎంఇఓ లు బాలాజీ, బాలు, మాలోత్ దశరథ్ నాయక్, మాన్యా నాయక్,తిరుపతి, భాస్య నాయక్,సత్యనారయణ, తదితరులు పాల్గొన్నారు.

# నాంపల్లి లో ఉమ్మడి జిల్లా గ్రామీణ స్థాయి కబడ్డీ టోర్నమెంట్ ప్రారంభం



**నాంపల్లి,ఫిబ్రవరి,11(ప్రజా జ్యోతి):** శ్రీ రాధా రుక్మిణి సమేత వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా గ్రామీణ స్థాయి కబడ్డీ టోర్నమెంట్ మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నాంపల్లి ఆవరణలో జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు ముఖ్య అతిథులుగా విచ్చేసి క్రీడాకారులకు జెర్సీలు అందజేసి, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి ఏవీ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏరెడ్ల రఘుపతి రెడ్డి, మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి సంజీవరెడ్డి రాజు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పానగంటి వెంకటయ్య, హాజరై మాట్లాడారు. క్రీడలు మానసిక ప్రశాంతతను కలిగిస్తాయన్నారు. క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు శారీరకంగా దృఢంగా పెంపొందిస్తాయని తెలిపారు. చిన్నప్పటినుండే క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలన్నారు. కబడ్డీ టోర్నమెంట్ ఈనెల 11 నుంచి 13 వరకు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో వీరమల్ల నాగరాజు, పెద్దిరెడ్డి అనంతరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ షేక్ అశ్రాభి చాంద్ పాషా, ఎస్కే అబ్బాస్, నాంపల్లి చంద్రమౌళి, మహేష్, వేలాద్రి, టోర్నమెంట్ ఆర్గనైజర్స్ ,క్రీడాకారులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ఐఐటి మెయిన్స్ లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన ఎన్ఆర్ఎస్ కాలేజ్

**కోదాడ టౌన్, ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి):** కోదాడ: జాతీయస్థాయి ప్రవేశ పరీక్ష ఐఐటి మెయిన్స్ ఫలితాలను మంగళవారం ప్రకటించారు. ఈ ఫలితాలలో కోదాడ పట్టణానికి చెందిన ఎన్ఆర్ఎస్ ఐఐటి అండ్ మెడికల్ అకాడమికి చెందిన విద్యార్థి కొలిశెట్టి వంశీ 95. 37 పర్సంటేయల్ తో అత్యుత్తమ ప్రతిభ కనబరిచాడు. వంశీతోపాటు కళాశాల చెందిన పలువురు విద్యార్థులు 90 పర్సంటైల్ తో మంచి ఫలితాలు సాధించారు. సాధారణ స్థాయిలో వున్న విద్యార్థులతో ఈ విధంగా అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు కళాశాల చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి, డైరెక్టర్ మనోహర్ రెడ్డి, కరస్పాండెంట్ వేణు గోపాల్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలేజ్ స్థాపించిన మొదటి బ్యాచ్ లోనే తమ కళాశాల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులతో జాతీయస్థాయిలో ర్యాంకులు సాధించాలనే తమ ఆశయ సాధనకు ఈ ఫలితాలు ప్రోత్సాహం అందించాయని తెలిపారు. మంచి విద్యాబోధన, అంకితభావం కల అధ్యాపకులతో తాము సాధారణ స్థాయిలో వున్న విద్యార్థులతో ఈ ఫలితాలు సాధించినట్లు వారు తెలిపారు. ఇందుకు సహకరించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# రంగారాజన్ పై దాడిని ఖండిస్తూ నిరసన దీక్ష

### తెలంగాణ అర్చక సమాఖ్య మరియు దేవాలయాల ధార్మిక సంస్థల ఐక్యవేదిక



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 11(ప్రజాజ్యోతి):** చిలుకూరు బాలాజీ దేవస్థానం ప్రధాన అర్చకులు ఎం వి రంగరాజన్ పై జరిగిన దాడిని ఖండిస్తూ సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు తెలంగాణ అర్చక సమాఖ్య మరియు దేవాలయాల ధార్మిక సంస్థల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా అర్చక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు మాట్లాడుతూ,హిందూ ధర్మపరిరక్షకులైన అర్చకులపైన, సనాతన ధర్మం పైన జరుగుతున్న దాడిని యావత్ హిందూ సమాజం తీవ్రంగా ఖండిస్తున్నదని,సమాజమంతా బాగుండాలని కోరుకొని నిత్యము దైవ ఆరాధనలో ఉండే అర్చకుల పట్ల అమానుషంగా ప్రవర్తించిన వీర రాఘవరెడ్డిని కఠినంగా శిక్షించాలని కోరారు. మరోమారు ఏ అర్చకుడిపై కానీ ఆలయాలపై గాని దాడి జరగకుండా చూడాలని హెచ్చరిస్తూ తదనుగుణంగా ప్రభుత్వాలు అర్చకులకు ఆలయాలకు భద్రత కల్పించాలని హిందూ ఐక్యవేదిక నాయకులు కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా అర్చక సమాఖ్య అధ్యక్షులు వలివేటి వీర భద్ర శర్మ వైష్ణవ సంఘం జిల్లా నాయకులు దరూరి రామానూజా చార్యులు,బ్రాహ్మణ సమాజం అధ్యక్షులు చకిలం రాజేశ్వర్ రావు,హిందూ ఐక్య వేదిక కన్వీనర్లు పర్వతం శ్రీధర్,నాగవెల్లి ప్రభాకర్,గట్ల సోమయ్య,అర్చక స్వాములు,రెంటాల సతీష్,భట్టారం వంశీ కృష్ణ,శ్రీధరా చార్యులు,సంకర్శణాచార్యులు శ్రీహరి ఆచార్యులు,సాగర శర్మ,మరింగంటి శ్రీనివాసా చార్యులు వికాస తరంగిణి,ఆండాళ్ గోష్టి మహిళా భక్తులు పాల్గొన్నారు.

# నల్లగొండ కలెక్టరేట్ లో నామినేషన్ల పరిశీలన

**పరిశీలించిన ఎన్నికల సాధారణ పరిశీలకులు**
**అహ్మద్ నదీమ్**
**చివరి తేదీకి 23 మంది అభ్యర్థులు 50 నామినేషన్ సెట్ల దాఖలు**
**నామినేషన్ పత్రాలపై సంతకం లేని కారణంగా ఒక నామినేషన్ తిరస్కరణ**




**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:** వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల పరిశీలన మంగళవారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సాధారణ పరిశీలకులు, రాష్ట్ర పర్యావరణ, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అహ్మద్ నదీమ్ సమక్షంలో నిర్వహించడం జరిగింది. నల్గొండ జిల్లా కలెక్టర్, వరంగల్, ఖమ్మం,నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి ఆధ్వర్యంలో ఈ నెల 3 నుండి 10 వరకు స్వీకరించిన నామినేషన్లను క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది. సోమవారం నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ కాగా, నామినేషన్ల సమయం ముగిసిన తర్వాత మొత్తం 23 మంది అభ్యర్థులు 50 నామినేషన్ సెట్లను దాఖలు చేసిన విషయం తెలిసిందే. మంగళవారం నామినేషన్ల పరిశీలన సందర్భంగా ఇండిపెండెంట్ అభ్యర్థి తుండు ఉపేందర్ నామినేషన్ పత్రాలపై సంతకం లేని కారణంగా రిటర్నింగ్ అధికారి ఆయన నామినేషన్ ను తిరస్కరించారు. దీంతో వరంగల్,ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో 22 మంది అభ్యర్థులు నిలిచారు. నల్గొండ అదనపు కలెక్టర్ వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారి జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ తదితరులు ఉన్నారు.



# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- సురక్షితమైన ఇంటర్నెట్ దినోత్సవం సందర్భంగా పోస్టర్ ని ఆవిష్కరణ**
**- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 11(ప్రజాజ్యోతి):** సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్ నందు సురక్షితమైన ఇంటర్నెట్ దినోత్సవం సందర్భంగా పోస్టర్ ని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆవిష్కరించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సెఫర్ ఇంటర్ నెట్ డే అనేది ఆన్ లైన్ భద్రత,డిజిటల్ సంరక్షణ ప్రాధాన్యతను ప్రజలకి అవగాహన కల్పించటానికి చేపడుతున్న కార్యక్రమం అని అన్నారు. ఆధార్,పాన్ లేదా బ్యాంక్ వివరాలకు సంబందించిన ఓ టి పి ని ఎవరైనా ఫోన్ లో అడిగితె చెప్పవద్దని,డబ్బులు చెల్లించ్చేటప్పుడు క్యూ ఆర్ కోడ్ ద్వారా స్కాన్ చేసి చెల్లించాలని,ఆన్ లైన్ లో ఎవరికి వ్యక్తగత సమాచారం పంచుకోరాదని,తెలియని వారు ఏమైనా ఆన్ లైన్ లింక్ లు పంపితే వాటిని వెంటనే తొలగించాలని,ఆన్ లైన్ లో తక్కువ పెట్టుబడి పెడితే ఎక్కువ ఆదాయం వస్తదనే అఫర్లను నమ్మవద్దని ఈ సందర్బంగా సూచించారు. సైబర్ నేరాల వళ్ళ ఎవరికైనా సమస్య ఏర్పడితే వెంటనే టోల్ ఫ్రి నెంబర్ 1930 కి కాల్ చేసి పిర్యాదు చేయాలని తదుపరి అధికారులు సమస్యని పరిష్కరించటం జరుగుతుందని తెలిపారు. సైబర్ హైజీన్ అనేది వ్యక్తులు తమ ఫోన్,కంప్యూటర్ తదితర పరికరాలలో వ్యక్తిగత సమాచారాన్ని హ్యాకింగ్,మాల్వేర్ వంటి వాటి నుండి సంరక్షించుకోవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమం లో పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి,సూపర్ టిడెంట్లు శ్రీనివాస రాజు,పద్మారావు,యల్ డి యం బాపూజీ,ఈ డి యం గఫార్,ఎన్ ఐ సి సిబ్బంది అర్షద్,లావణ్య,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ నేత మృతి సంతాపం తెలిపిన: గోదా శ్రీరాములు



**రాజాపేట, ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి)** రాజపేట సిపిఐ సీనియర్ నేత మాజీ మండల కార్యదర్శి నమిల గ్రామానికి చెందిన గవ్వల బిక్షపతి అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. ఆయన మృతి పట్ల సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు బిక్షపతి పార్థివ దేహం పై కమ్యూనిస్టు పార్టీ జెండా కప్పి నివాళు లర్పించారు. బిక్షపతి పార్టీ కోసం ప్రజల కోసం అలుపెరుగని పోరాటాలు నిర్వహించారని ఆయన మృతి పార్టీకి తీరని లోటు అన్నారు. కుటుంబ సభ్యులకు కొల్లూరు రాజయ్య, చిగుళ్ల లింగం, జీడిపల్లి ఉప్పల్ రెడ్డి, పండుగ పెద్దులు, శివ లీల, భాషమైనా రవి, తదితరులు సంతాపం తెలిపారు.

## ఘనంగా బొందుగుల నరసింహారెడ్డి వర్ధంతి




**రాజపేట ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి)** మాజీ జిల్లా పరిషత్, మదర్ డైరీ, ఆల్డా చైర్మన్ బొందుగుల నరసింహారెడ్డి ప్రజలకు రైతులకు చేసిన సేవలు వెలకట్టలేనివని ఆదర్శంగా ఉన్నాయని ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిల్వేరు బాలరాజు గౌడ్ అన్నారు. మంగళవారం ఆయన వర్ధంతి సందర్భంగా సొంత గ్రామమైన రాజాపేట మండలం బొందుగులలో బొందుగుల నరసింహారెడ్డి విగ్రహం వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పించిన సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేశ, రాజపేట మండల జర్నలిస్టు అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు పెంట రమేష్,అధ్యక్షులు ఉప్పల రమేష్, కుటుంబ సభ్యులు గ్రామస్తులు బంధువులు ఆప్తులు వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాలవరం విద్యార్థికి మొదటి బహుమతి..



**అనంతగిరి పిబ్రవరి 11( ప్రజా జ్యోతి)** కోదాడ నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల పదవ తరగతి విద్యార్థులకు గ్రాండ్ టెస్టులో మొదటి బహుమతి పొందిన అనంతగిరి మండలం పాలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి మట్టపల్లి పల్లవి మంగళవారం కోదాడ పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో పలువురు ప్రజా ప్రతినిధుల చేతుల మీదుగా బహుమతి అందుకున్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల అందరిలో పాలారం విద్యార్థిని టాలెంట్ టెస్టులో నియోజకవర్గంలో మొదటి బహుమతి రావడం పాలారం పాఠశాలకు సంతోషంగా ఉందని ప్రధానోపాధ్యాయుడు అన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు పలువురు ఆమెను అభినందించారు.

## యువతేజం " విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎస్ఐ క్రాంతి కుమార్

**నార్కట్ పల్లి ఫిబ్రవరి 11( ప్రజా జ్యోతి ):** నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో ఐదు రోజులు నిర్వహించిన యువతేజం " కబడ్డీ పోటీల్లో గెలిచిన వారికి స్థానిక పోలీస్ స్టేషన్లో ఆయన బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు ఎంపిక చేసి సబ్ డివిజన్ స్థాయికి పంపడం జరుగుతుందన్నారు. ఏఎస్ఐ ఆంజనేయులు ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ జవహర్లాల్, హొంగార్డులు యాదగిరి, మరి కబడ్డీ జట్టు టీమ్లు సభ్యులు పాల్గొన్నారు.



## అర్చకుడు రంగరాజన్ పై దాడిని ఖండించిన పరాశరం అయ్యప్ప



**మఠంపల్లి ఫిబ్రవరి 11 ప్రజా జ్యోతి** చిలుకూరు బాలాజీ దేవాలయ ప్రధాన పూజారి రంగరాజన్ పై దాడిని పూజారి పరాశరం అయ్యప్ప ఖండించారు. మంగళవారం మఠంపల్లి మండల కేంద్రంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన చిలుకూరు దేవాలయం ప్రధాన అర్చకుడైనటువంటి రంగరాజన్ పై దాడిని ఖండిస్తున్నాం కొంతమంది అల్లరి అల్లరి మూకలు సనాతన ధర్మంపై మరియు దేవాలయ అర్చకులపై దాడి చేయడం అమానుషమని పేర్కొన్నారు నిందితులను కఠినంగా శిక్షించాలని మరొకరిపై దాడి చేయడానికి కూడా వారు భయపడేలా వారికి శిక్ష విధించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అలాగే చిలుకూరు బాలాజీ దేవాలయ ప్రధాన పూజారి ని కూడా ఫోన్లో పరామర్శించడం జరిగిందన్నారు. ఇకపై దేవాలయ అర్చకులు పై ఎవరైనా దాడులకు పాల్పడితే తీవ్రస్థాయిలో ఉద్యమిస్తామని తెలియజేశారు.

## కోదాడ మండలం కాపుగల్లు గ్రామం లో బ్రిక్స్ కంపెనీ వద్ద లారీ ఓనర్లు, డ్రైవర్లు పురుగుల మందు బాటిలతో నిరసన



**కోదాడ రూరల్ ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి )** సంవత్సరం కాలం నుండి కోదాడ కాపుగల్లు బ్రిక్స్ ఫ్యాక్టరీలో లోడ్స్ తోలుతున్న అర కొర డబ్బులు చెల్లిస్తూ మొత్తం డబ్బులు చెల్లించడం లేదని కంపెనీ ముందు లారీ ఓనర్లు డ్రైవర్లు నిలిపి ఆందోళన చేపట్టారు తమకు 14 లక్షలు వరకు డబ్బులు చెల్లించాలని గట్టిగా అడగడం తో వేరే లారీ లతో బ్రిక్స్ తరలిస్తున్నారని తమకు తక్షణమే న్యాయం చేయకపోతే చావే దిక్కని బ్రిక్స్ కంపెనీ గేటు ముందు ఆందోళన చేశారు

## గ్రామపంచాయతీల ముసాయిదా పోలింగ్ స్టేషన్ల జాబితా ఏర్పాటు

### అభ్యంతరాలు స్వీకరిస్తాము ఎంపీడీవో పి శంకరయ్య




**అడ్డగూడూర్ ఫిబ్రవరి 11 (ప్రజాజ్యోతి )** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన విధంగా ఎంపీటీసీ జెడ్పిటిసి సాధారణ ఎన్నికలు, కొరకు అడ్డగూడూరు మండల లోని 07 ఎంపీటీసీలు, 17 గ్రామపంచాయతీల, యొక్క ముసాయిదా పోలింగ్ స్టేషన్ల జాబితాలను గ్రామపంచాయతీ కార్యాలయం మరియు ఎంపీడీవో కార్యాలయము నోటీస్ బోర్డు లపై ప్రచురించడమైనదని ఎంపీడీవో పి. శంకరయ్య తెలియజేశారు , ఇట్టి ముసాయిదా గ్రామపంచాయతీ పోలింగ్ స్టేషన్ల జాబితా విషయంలో ఏవైనా అభ్యంతరాలు ఉన్న ఎడల రాష్ట్ర ఎన్నికల సంఘం వారి నోటిఫికేషన్ లో తెలిపిన విధంగా తేదీ 11 మంగళవారం నుండి తేదీ13 గురువారం వరకు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు తమ అభ్యంతరాలను లిఖితపూర్వకంగా సమర్పించవచ్చని తెలిపారు. అదేవిధంగా వివిధ రాజకీయ పార్టీల మండల స్థాయి ప్రతినిధులతో 13 గురువారం రోజున ఇట్టి ఎంపీటీసీ 07 గ్రామపంచాయతీలు 17గ్రామపంచాయతీల ముసాయిదా పోలింగ్ స్టేషన్ల జాబితా విషయమై సమావేశం నిర్వహించబడుతుందని తెలియజేశారు.

# ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఓట్ల లెక్కింపు చేపట్టాలి

### శాంతి భద్రతల సమస్య రాకుండా చూడాలి
### ఎమ్మెల్సీ ఎన్నికల సాధారణ పరిశీలకులు అహమద్ నదీమ్
### ఓట్ల లెక్కింపు గోదాము తనిఖీ
### మరొకసారి కూడా తనిఖీ చేస్తానని వెల్లడి





**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:** ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్, ఓట్ల లెక్కింపు చేపట్టాలని వరంగల్– ఖమ్మం– నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సాధారణ పరిశీలకులు, రాష్ట్ర పర్యావరణ, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపల్ సెక్రెటరీ అహమద్ నదీమ్ అన్నారు. మంగళవారం ఆయన నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన వరంగల్, ఖమ్మం, నల్గొండ, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల పరిశీలన కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు చేపట్టే ఆర్జాల భావి వద్ద ఉన్న గోదామును తనిఖీ చేసి ఓట్ల లెక్కింపు ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్లతో సమీక్షించారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారమే ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు చేపట్టాలని, డిస్ట్రిబ్యూషన్, కౌంటింగ్ విషయంలో ఎలాంటి తప్పులు లేకుండా చూసుకోవాలని ఆయన సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్, ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతి భద్రతల సమస్య రాకుండా చూడాలని జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్ ను ఆదేశించారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు సంబంధించి తాను మరోసారి ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని సందర్శించడం జరుగుతుందని, ఈ లోగా ఓట్ల లెక్కింపు కేంద్రంలో అన్ని వసతులను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. కాగా ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల పరిశీలన ఓట్ల లెక్కింపు కేంద్రం పరిశీలనకై వచ్చిన ప్రిన్సిపల్ సెక్రెటరీ అహమద్ నదీమ్ కు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, అదనపు కలెక్టర్, ఇంచార్జి డిఆర్ఓ, జిల్లా అటవీ శాఖ అధికారి రాజశేఖర్ లు పూల మొక్కలను అందజేసి స్వాగతం పలికారు. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఇన్చార్జి డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి, సర్వే ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్, డీఎస్పీ శివరామిరెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికలలో రిటర్నింగ్ అధికారులదే కీలక పాత్ర

### సొంత నిర్ణయాలు కాకుండా నిబంధనల ప్రకారమే విధులు నిర్వర్తించాలి
### జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి
### ఎవరు పొరపాట్లు చేసిన ఉపేక్షించేది లేదని హెచ్చరిక
### 66 మందికి పూర్తయిన శిక్షణ
### జడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి





**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:** గ్రామపంచాయతీ ఎన్నికలలో రిటర్నింగ్ అధికారులు స్టేజి 1,2 అధికారులది కీలక పాత్ర అని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం ఆమె ఉదయాదిత్య భవన్ లో గ్రామపంచాయతీ ఎన్నికల స్టేజి వన్, స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారులకు ఉద్దేశించి ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిటర్నింగ్ అధికారులు నిర్వర్తించాల్సిన విధులు, బాధ్యతలు తదితర అంశాలపై పలు సూచనలు చేశారు. ఎన్నికల నిర్వహణలో సొంత నిర్ణయాలను తీసుకోవద్దని, ఎన్నికల నియమ, నిబంధనల ప్రకారమే విధులు నిర్వర్తించాలని ఆమె తెలిపారు. ఎన్నికల లో ఎలాంటి పక్షపాతానికి, బంధుప్రీతికి తావు లేకుండా పనిచేయాలని, ఒకవేళ ఎన్నికల్లో ఎవరైనా పొరపాట్లు చేసినట్లయితే ఎవరిని ఉపేక్షించడం జరగదని, రిటర్నింగ్ అధికారులు, సిబ్బంది నేరుగా ఎన్నికల కమిషన్ ఆధ్వర్యంలో పనిచేస్తుంటారని, అందువల్ల పూర్తి అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలన్నారు. ఎన్నికల నియమ నిబంధనలు, నియమావళి అమలులోకి వచ్చినప్పటి నుండే ఉద్యోగులందరూ రాష్ట్ర ఎన్నికల సంఘం, ప్రభుత్వం జారీ చేసే ప్రవర్తనా నియమావళి పరిధిలో ఉంటారని, వీటన్నిటిని తూ. చా తప్పకుండా పాటించి జాగ్రత్తగా ఎన్నికల విధులు నిర్వర్తించాలని చెప్పారు. నామినేషన్లు పరిశీలన, ఉపసంహరణ తోపాటు, అన్ని అంశాల పట్ల పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని, ఎలాంటి తప్పులు చేయవద్దని, ఏవైనా సందేహాలు ఉంటే ఎన్నికల అధికారుల ద్వారా నివృత్తి చేసుకోవాలని ఆమె చెప్పారు. అంతకుముందు జిల్లా పరిషత్ సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల విషయమై 66 మందికి శిక్షణ ఇవ్వడం జరిగిందని, రిటర్నింగ్ అధికారులు హ్యాండ్ బుక్ ను బాగా చదువుకోవాలని, రిటర్నింగ్ అధికారులు చేయాల్సిన విధులపై చెక్ లిస్టును జాగ్రత్తగా పరిశీలించాలని, ఎన్నికల సామాగ్రి మొదలుకొని అన్ని విషయాల పట్ల పూర్తి అప్రమత్తంగా ఉండాలని, ప్రత్యేకించి నామినేషన్ల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.

జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, మాస్టర్ ట్రైనర్ బాలు, తదితరులు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.

## కులగణన చారిత్రాత్మక నిర్ణయం

### రాజకీయాల్లో నైతిక విలువలు పాటించాలి
### శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:** దేశంలో ఏ రాష్ట్రం చేయలేని విధంగా తెలంగాణ రాష్ట్రం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే నిర్వహించడం చారిత్రాత్మక నిర్ణయమని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటరు జాబితాలో ఉన్న జనాభా లెక్కలకు ప్రభుత్వ నిర్వహించిన సర్వే లెక్కలకు పొంతన లేకపోవడానికి కారణం ఒక్కొక్కరికి రెండు చోట్ల ఓటు హక్కు ఉండడమేనని, ఓటు హక్కుకు ఆధార్ కార్డుకు అనుసంధానం చేస్తే ఈ పరిస్థితి ఉండదన్నారు. గత పది సంవత్సరాలుగా కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న లబ్ధిదారులకు ఊరటనిచ్చిందని, ఈ ప్రభుత్వం బిపిఎల్, ఏపీఎల్ కార్డులు ఇవ్వాలని నేను ముఖ్యమంత్రికి లేఖ రాశానని చెప్పారు. రాజకీయాల్లో నైతిక విలువలు పాటించాలని, అధికారంలో ఉన్నప్పుడు ఒకలా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరొకలా మాట్లాడడం సబబు కాదన్నారు. గత ప్రభుత్వం హాయంలో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మొత్తం 12,728 గ్రామపంచాయతీలో బీసీలకు రిజర్వేషన్ చేసిన స్థానాలు 2625 అని, ఎంపిటిసి ఎన్నికల్లో రాష్ట్రంలో మొత్తం స్థానాలు 5781 అందులో బీసీలకు కేటాయించిన స్థానాలు 1224 అని గుర్తు చేశారు.



# క్షయ వ్యాధి నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి




**మఠంపల్లి ఫిబ్రవరి 11 ప్రజా జ్యోతి** జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమములో భాగంగా మఠంపల్లి మండలంలోని పెదవీడు గ్రామం నందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారిచే 100 రోజుల నిక్షయ్ శివిర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సుధాకర్ నాయక్ మాట్లాడుతూ 2030 వరకు క్షయ వ్యాధిని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఇందుకు గాను ప్రతి అనుమానిత వ్యక్తికి ముందస్తుగా తెమడ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఇంతకు ముందు చికిత్స చెపించుకున్న వారి కుటుంబీకులు,షుగర్ వ్యాది గ్రస్తులు,వ్యాది నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు,పొగ త్రాగడం అలవాటు ఉన్నవారు,కార్పెంటర్ పని చేయుచున్నవారు మొదలగు వారు విధిగా ముందస్తు పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 88 మందికి తెమడ పరీక్షలు,ఎక్స్ రే పరీక్షలు మరియు క్షయ వ్యాధి నిర్ధారణ ఇంజెక్షన్ పరీక్షలు చేసారని తెలియజేశారు. ఈ కార్యక్రమములో జిల్లా మరియు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

# మహమ్మదాపురం జీపీ ని ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఆర్డిఓ



**నాంపల్లి,ఫిబ్రవరి,11(ప్రజా జ్యోతి):**మండలంలోని మహమ్మదాపురం గ్రామపంచాయతీని మంగళవారం జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో 50 మందికి తగ్గకుండా ఉపాధి హామీ కూలీలు పనిచేయాలని తెలిపారు. మహమ్మదాపురంలో ఉపాధి హామీ పనులు శుక్రవారం నాటికి ప్రారంభించాలని అధికారులకు సూచించారు. నీటి నిల్వ, రైతుల పొలాలకు రోడ్లు, పండ్ల తోటలో పెంపకం వంటి, పనులకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. ప్రతి ఉపాధి హామీ కూలీకి రూ. 300 వచ్చే విధంగా కొలతలు ఇచ్చి పనులు చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో గుంటుక వెంకటేశం, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటయ్య, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# నేడే వేణుగోపాల స్వామి వారి కళ్యాణ ఉత్సవము





**మఠంపల్లి ఫిబ్రవరి 11 ప్రజా జ్యోతి** మఠంపల్లి మండలం చౌటపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ రుక్మిణి సత్యభామ వేణుగోపాలస్వామి దేవాలయం బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవ రోజు అనగా మంగళవారం స్వామివారికి సహస్ర,కలశస్న, సపన పూజా కార్యక్రమం వేద పండితులచే ఘనంగా నిర్వహించారు. అలాగే బుధవారం రాత్రి 7:45 నిమిషములకు వేద పండితులచే కళ్యాణం అత్యంత వైభవముగా కనుల పండుగగా జరుగును. ఇట్టి కళ్యాణం మరియు లైటింగ్ ప్రభ సాంస్కృతిక కార్యక్రమాలు గ్రామ పెద్దల మరియు మండల పెద్దల సహాయ సహకారంలతో జరుగుచున్నవి. కావున ఈ కార్యక్రమానికి అందరూ విచ్చేసి స్వామివారి కల్యాణం తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించ గలరని ఈవో శంభిరెడ్డి తెలిపారు.

# విచారణ అంతా గోప్యం..!

## బిసి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ను కాపాడేందుకు ఆర్ సి ఓ యత్నం.?
## కాస్మోటిక్ చార్జీల నుండి ప్రిన్సిపల్ డబ్బులను వసూలు చేసిందని ఆర్ సి ఓ కు చెప్పిన విద్యార్థులు
## పేరెంట్స్ నుండి అభివృద్ధి పేరిట డొనేషన్లు వసూలు చేసినట్లు నిర్ధారణ
## విచారణ విషయాలను వెల్లడించేందుకు సహకరించని ఆర్ సి ఓ.



**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:** పాఠశాల అభివృద్ధి పేరిట కొండమల్లేపల్లి పట్టణంలోని మహాత్మా జ్యోతిబాపూలే ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ విద్యార్థుల కాస్మోటిక్ చార్జీల నుండి , విద్యార్థులు తల్లిదండ్రుల నుండి భారీగా డబ్బులు వసూలు చేసిందన్న ఆరోపణలపై బీసీ గురుకుల పాఠశాలల ఆర్ సి ఓ స్వప్న మంగళవారం పాఠశాలకు వచ్చి రహస్య విచారణ జరిపారు. విద్యార్థుల నుండి ప్రిన్సిపల్ అక్రమంగా డబ్బులు వసూలు చేయడంతో పాటు, సిబ్బందిని వేధిస్తుందన్న విషయం బహిర్గతం కావడంతో ఆర్ సి ఓ స్పందించి పాఠశాలలో విచారణ చేపట్టారు. పాఠశాలకు వచ్చిన ఆర్ సి ఓ విద్యార్థులను విచారించగా తమ కాస్మోటిక్ చార్జీల నుండి ఉపాధ్యాయులు డబ్బులు వసూలు చేసిన మాట నిజమేనని పలువులు విద్యార్థినిలు చెప్పినట్లు సమాచారం. పాఠశాల అభివృద్ధి కోసం ప్రిన్సిపల్ పేరెంట్స్ మీటింగ్ పెట్టి పేరెంట్స్ నుండి బలవంతంగా డబ్బులను వసూలు చేసిందని కూడా విద్యార్థినిలు చెప్పినట్లు తెలిసింది. తల్లిదండ్రుల నుండి వసూలు చేసిన డబ్బుల వివరాలను రిజిస్టర్ లో రాశామని ప్రిన్సిపల్ చెప్పగా ఆర్ సి ఓ ఆ రికార్డులను పరిశీలించినట్లు సమాచారం. పాఠశాలలో పనిచేస్తున్న టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందిని ప్రిన్సిపల్ మాటలతో వేధిస్తుండడంతో పాటు తరచూ కారణాలు లేకుండానే మెమోలు జారీ చేస్తున్నారని వస్తున్న ఆరోపణపై ఆమె టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందితో మాట్లాడి వివరాలను సేకరించినట్లు తెలిసింది. తమను ప్రిన్సిపాల్ మాటలతో వేధిస్తుండడంతోపాటు మానసికంగా ఇబ్బంది పెడుతుందని స్వీపర్లు ఆర్ సి ఓ స్వప్నకు ఫిర్యాదు చేశారు. ఆమె పెట్టే టార్చర్ ను తట్టుకోలేక ఎమ్మెల్యే బాలు నాయక్ ను కలిసి తమగోడును చెప్పిన మాట వాస్తవమేనని స్వీపర్ లు ఆర్ సి ఓ ఎదుట వాపోయారు. పాఠశాలలో జరుగుతున్న విషయాలు బయట కెలా పొక్కుతున్నాయని, పాఠశాలలో జరిగిన విషయాలు విలేకరులకు ఎలా తెలుస్తున్నాయని ఆమె సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. పాఠశాల ప్రిన్సిపల్ పై వచ్చిన ఆరోపణలపై విచారణ చేసేందుకు ఆర్ సి ఓ వచ్చిందన్న సమాచారం మేరకు పాఠశాల దగ్గరకు వెళ్లిన పలువురు మీడియా ప్రతినిధులను ఆమె పాఠశాలలోకి వచ్చేందుకు అనుమతి ఇవ్వలేదు. విచారణ అనంతరం ఆమె దృష్టికి వచ్చిన వివరాలను తెలుసుకునేందుకు మీడియా ప్రతినిధులు ఎన్నిసార్లు ఫోన్ చేసినా ఆర్ సి ఓ ఫోన్ ఎత్తకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. తాను చేపట్టిన విచారణలో బహిర్గతమైన విషయాలను ఉన్నతాధికారులకు సరైన నివేదిక అందిస్తుందో లేక వాస్తవాలను తొక్కిపట్టి ప్రిన్సిపల్ ను కాపాడేందుకు ప్రయత్నిస్తుందేమోనని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

# విద్యార్థుల వివరాలను ఆన్ లైన్ నమోదులో తప్పులు లేకుండా చూడాలి

## - జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 11(ప్రజాజ్యోతి):** విద్యార్థుల వివరాలు ఆన్ లైన్ నమోదులో ఎలాంటి తప్పులు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ పర్మేషన్ సిస్టం పర్ ఏడ్యూకేషన్ ప్లస్ కి సంబంధించి సిఆర్ పి,యంఐయస్ కో ఆర్డినేటర్,డేటా ఎంట్రీ ఆపరేటర్ లకు నిర్వహించిన వర్క్ షాప్ లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ యు డి ఐ ఎస్ ఈ ప్లస్ లో విద్యార్థులు,ఉపాధ్యాయుల వివరాలు,పాఠశాల మౌళిక సదుపాయాలకి సంబందించిన వివరాలను ఎలాంటి తప్పులు దొర్లకుండా పాఠశాల నుండి సేకరించి జిల్లా కార్యాలయానికి పంపించాలని అన్నారు. ఆఫార్ ఐ డి (ఆటోమెటెడ్ పర్మినెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ) లకి సంబంధించి త్వరగా వివరాలు నమోదు చేయాలని సూచించారు. ఇంటర్ యాక్టివ్ ప్లాట్ ఫైనాన్స్ లో భాగంగా మంజూరైనా డిజిటల్ టివిలను ఉపయోగించి విద్యార్థులకు డిజిటల్ తరగతులు భోదించాలని సూచించారు. పి జి ఐ (పర్ ఫార్మింగ్ గ్రేడింగ్ ఇండెక్స్ )లో వెనుకంజలో ఉన్నందున పాఠశాల స్థాయిలో వివరాలు కచ్చితంగా సేకరించి యాప్ లో నమోదు చేయాలని సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనులన్ని ఫొటో క్యాప్చర్ లను యాప్ లో నమోదు చేయాలని సూచించారు. పాఠశాలకు రవాణా సమస్యతో ఇబ్బంది పడే విద్యార్థుల కొరకు ప్రతి విద్యార్థికి ప్రభుత్వం రవాణా సౌకర్యం ఏర్పాటు చేస్తుందన్నారు. ప్రాథమిక పాఠశాల నుండి విద్యార్థి ఇంటికి 1 కి. మి దూరం,ప్రాథమికోన్నత పాఠశాల నుండి 3 కి. మీలు,అలాగే ఉన్నత పాఠశాల నుండి విద్యార్థి ఇంటికి 5 కిమీలు ఉన్న విద్యార్థులని త్వరగా గుర్తించి జాబితాను పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్,జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ శ్రవణ్ కుమార్,అధికారులు,టెక్నికల్ పర్సన్ శ్రీధర్,పుల్లయ్య,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు జిల్లా ఎస్పి

## జిల్లా వ్యాప్తంగా అక్రమ ఇసుక రవాణా జరగకుండా చెక్ పోస్టు ఏర్పాట్లు
## చెక్ పోస్టు ఏర్పాటు చేసి నిఘా
## జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవర్

**నల్గొండ ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి)**జిల్లాలో ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమ ఇసుక రవాణా చేసిన అక్రమ డంపింగ్ చేసిన కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ అన్నారు. శాలిగౌరారం పోలీస్ స్టేషన్ మండల పరిధిలోని ఇసుక రీచ్ లను పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ.. అక్రమ ఇసుక రవాణా చేస్తే ఎంతటి వారినైనా రూపేక్షించేది లేదని, అక్రమ రవాణా అక్రమ డంపింగ్ చేసే వారిపై చట్ట ప్రకారం కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో చెక్ పోస్టు ఏర్పాటు చేసి నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా ఎట్టి పరిస్థితుల్లో ఇసుక రవాణా చేయరాదని, ఎవరైనా అక్రమ ఇసుక రవాణా చేస్తున్నట్లు తెలిస్తే డయల్ 100 గాని సంబంధిత పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించవలసిందిగా పేర్కొన్నారు



## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి

# గుణపాఠం ఖాయం..!



### - మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్

**హాలియా,ఫిబ్రవరి11(ప్రజా జ్యోతి) :** బీసీ జనాభాను తగ్గించి ఓసి జనాభా పెంచిన కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ అన్నారు. మంగళవారం హాలియాలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగనణ పారదర్శకతతో నిర్వహించకుండా బీసి కుల జనాభాను తగ్గించి ఓసి జనాభాను పెంచడం సరికాదని అన్నారు. రాష్ట్రంలో బీసీలు వెనుకబడిన వర్గాల సంఘ నాయకులు కుల గణన అస్తవ్యస్తంగా ఉందని గగ్గోలు పెడుతుంటే శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రభుత్వం చేపట్టిన సర్వేకు చట్టబద్ధత ఉందని మాట్లాడడం సరికాదని అన్నారు. గత పది సంవత్సరాల కాలంలో రెండు లక్షల మంది జనాభా పెరిగారని ప్రభుత్వం చెప్పడం కుల గణన ఎంత పారదర్శకత్వంతో నిర్వహించారో దీన్నిబట్టే అర్థమవుతుందని బీసీ లు తెలుసుకోవాలన్నారు. ప్రభుత్వం చేపట్టిన కుల గణనే శాపంగా మారి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడం ఖాయమని తెలిపారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు,బోల్లం రవి,జటావత్ రవి నాయక్, వడ్డే సతీష్ రెడ్డి, నల్లగొండ సుధాకర్,సామోజు వెంకట చారి, బోల్లం సైదులు, సురభి రాంబాబు, కాట్నం నాగరాజు,రవి నాయక్, శ్రీకర్ నాయక్,నూనె ఉపేందర్, ఆదిమల్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ పేపర్ ముసుగులో అక్రమ వసూళ్ళు,

# ప్రధాన నిందితుడు ఆనంద్ కుమార్ అరెస్టు

### - కొంతమంది ప్రభుత్వ ఉద్యోగులు, వ్యాపారస్తులనే టార్గెట్



**నల్గొండ ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి)** ప్రభుత్వ అధికారులపై అసత్య, అబద్ధపు వార్తలు ప్రచురిస్తున్న క్రమంలో వారిని బెదిరింపులకు గురి చేస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతోన్న "క్రైమ్ మిర్రర్ ఈ–న్యూస్ పేపర్" స్టేట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో అయిన నాగుల ఆనంద్ కుమార్ ఉరఫ్ ఆనంద్ ను అరెస్టు చేసినట్లు నల్లగొండ ఏ ఎస్పీ రాముల నాయక్ వెల్లడించారు. మిగతా ఇద్దరు సహ–నేరస్తులయిన, తుప్పరి రఘు, పెరబోయిన ఆం జనేయులు ఉరఫ్ అంజిలను ఇప్ప టికే మిర్యాలగూడ పోలీసులు అరెస్టు చేసిన విషయం విదితమే అంటూ కేసు పూర్వపరాలు మీడియాకు తెలిపారు. అక్రమ వసూళ్ళకు ప్రత్యేక ముఠా "క్రైమ్ మిర్రర్ డిజిటల్ పేపర్" కు స్టేట్ ఇన్వెస్టిగేషన్ బ్యూ రో అయిన నాగుల ఆనంద్ కుమార్ ఉరఫ్ ఆనంద్, తనకు పరి చయ స్తులైన తుప్పరి రఘు, పేరబోయిన ఆంజనేయులు, అంజిల సహ కారంతో ఒక ముఠాగా ఏర్పడి నల్ల గొండ జిల్లాతో పాటు వికారాబాద్, రంగారెడ్డి, కరీంనగర్ జిల్లాల్లోనూ, కొంతమంది ప్రభుత్వ ఉద్యోగుల ను, వ్యాపారస్తులను లక్ష్యంగా చేసుకొని, అక్రమ మార్గంలో డబ్బులు సంపాదించాలనే ఉద్దే శ్యంతో అనేక ప్రయత్నాలతో ముందుకు సాగుతున్నారు. ఈ క్రమంలో తప్పుడు, కల్పిత సమా చారంతో క్రైమ్ మిర్రర్ డిజిటల్ ప త్రికలో ప్రచురణలు చేయడం ద్వారా వారిని బెదిరించి డబ్బులు ఆర్జిం చడం ప్రారంభించారు. ఈ నేపద్యంలో గతంలో నల్లగొండ జిల్లా హెడ్ క్వార్టర్ లో గల డిస్ట్రిక్ట్ మెడి కల్ అండ్ హెల్త్ ఆఫీసు లో అసి స్టెంట్ స్టాటిస్తికల్ ఆఫీసర్ గా విధు లు నిర్వహించిన ఎస్.సి. (మాదిగ) కులానికి చెందిన కొంపల్లి మత్స్య గిరి, పారా మెడికల్ యూనియన్ లో వారి డిపార్ట్మెంట్ సమస్యల పరిష్కారాలకు చురుకుగా పని చే స్తున్నాడని, అతనిని తమ లక్ష్యంగా ఎంచుకొని, ఇంకా తేడాది జులై 27 వ తేదీన డి ఎం అండ్ హెచ్ ఓ ఆఫీసు సిబ్బంది తో పాటు పరోక్షం గా మత్స్యగిరి పైనా అక్రమాలకు పాల్పడుతున్నట్లు అర్ధం వచ్చే వి ధంగా "ప్రభుత్వ ఉద్యోగాల పేరిట నిరుద్యోగులకు కుచ్చు టోపీ" అనే శీర్షికతో తమ క్రైమ్ మిర్రర్ పేప ర్ లో ప్రచురించి, సోషల్ మీడియా లో కూడా వైరల్ చేసినారు. అనంతరం సదరు మత్స్యగిరి ని వాట్సాప్ కాల్స్ ద్వారా అతనిని సంప్రదించి,నాలుగు లక్షల రూపాయలు ఇవ్వాలని, లేదంటే అతని పేరు బహిర్గతం చేస్తూ ఇదే విధంగా క్రైమ్ మిర్రర్ డిజిటల్ పేపర్ లో అబద్ధపు స్టోరీలు రాస్తామని, లే దంటే నీ అంతు చూస్తామని బెది రించారు. బాధితుడు భయపడి, నేను ఎలాంటి తప్పుడు పని చే యలేదు, నన్ను వదిలిపెట్టండని వేడుకొన్నప్పటికి, వినకుండా పదే పదే ఫోన్లు చేస్తూ డబ్బులు ఇవ్వా లని వేధించగా వారి వేధింపుల నుండి తప్పించుకోవడానికి బాధి తుడు మత్స్యగిరి నెల రోజుల తర్వాత యాభై వేల రూపాయలు గూగుల్ పే ద్వారా పంపించడం జరిగింది. అయినప్పటికీ, ఆ డబ్బు లు సరిపోవనీ, మళ్ళీ ఫోన్లు చేసి బెదిరించగా, మరొక నలభై వేలు ఇవ్వడం జరిగింది. ఈ క్రమంలో ఇటీవలే సదరు నేరస్తులపైన వారి ఆగడాల గురించి వచ్చిన సమా చారం సోషల్ మీడియాలో చూసి, ఈ నెల 2వ తేదీన నల్లగొండ వన్ టౌన్ పోలీసు స్టేషన్ లో తనకు జరి గిన అన్యాయం గురించి సదరు నేరస్తులపైనా ఫిర్యాదు చేయగా కేసు నమోదు కాగా నల్లగొండ డి. ఎస్. పి. కె శివరాం రెడ్డి విచారణ చేసి సాక్ష్యాధారాలు సేకరించడం ద్వారా మంగళవారం ప్రధాన నింది తుడు అయిన నాగుల ఆనంద్ కుమార్ ను అరెస్టు చేసి అతని వద్ద నుండి, సెల్ ఫోన్ స్వాధీనం చేసుకొని రిమాండు కు పంపారుసదరు నేరస్థుడి విచారణలో, మరి కొన్ని దురాగతలు వెలుగులోకి వ చ్చినాయని, మిగతా ఇద్దరు నేర స్తులను, వీరబాబు, సి. ఐ మిర్యా లగూడ రూరల్ ను కూడా ఇదే విధంగా వేధించి, భయపెట్టి రెండు లక్షలు డిమాండ్ చేసిన, కేసుకు సంబంధించి, మిర్యాలగూడ టూ టౌన్ లో నమోదు అయిన కేసులో ఇటీవలే అరెస్టు చేసి రిమాండుకు పంపడం జరిగింది. ఈ ముఠా నల్ల గొండ జిల్లాలో ఇంకా కొంతమంది ప్రభుత్వ ఉద్యోగులను వేధించి, భ యపెట్టి అక్రమంగా డబ్బులు వ సూలు చేసినట్లు సమాచారం వున్నది. కొన్ని చోట్ల కేసులు కూడా నమోదు అయి విచారణలో వు న్నాయి. నిందితుడు ఆనంద్ కుమార్ ఇదే విధంగా వికారాబాద్, రంగారెడ్డి, కరీంనగర్, ఇంకా పలు జిల్లాల్లో ప్రభుత్వ ఉద్యోగులను బెదిరించి అక్రమ వసూళ్లకు పాల్ప డ్డాడని తెలుస్తుంది. మొదటి ఇద్ద రు నిందితుల అరెస్టు తర్వాత, మి గతా బాధితులు కూడా ఇప్పుడు ఒక్కొక్కరుగా పోలీసు వారిని సం ప్రదించి ఫిర్యాదులు చేస్తున్నారు. తదుపరి విచారణలో ఇంకొన్ని విష యాలు వెలుగులోకి వచ్చే అవకా శం ఉంది

# కులగణన రెండంచుల కత్తి!



బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్ కల్పించే దిశగా తెలంగాణ ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన కులగణన సర్వే రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారి తీసింది. సంక్షేమ విధానాలలో, పాలనా సమానత్వంలో ఇది సత్ఫలితాలను ఇస్తుందని దీని సమర్థకులు వాదిస్తున్నప్పటికీ, విమర్శకులు మాత్రం దీని నుండి ఉత్పన్నం కాగల సామాజిక సమస్యల గురించి హెచ్చరిస్తున్నారు. రాష్ట్రంలోని 96. 9శాతం కుటుంబాలను కవర్ చేసిన సర్వే ప్రకారం జనాభాలో వెనుకబడిన తరగతులు (బీసీలు) 46. 25 శాతం, షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీలు) 17. 43 శాతం, షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీలు) 10. 45 శాతం ఉన్నట్లు వెల్లడైంది. జనాభాలో ముస్లింలు 12. 56 శాతం ఉన్నారు. వీరిలో 35,76,588 బీసీ ముస్లింలు, 8,80,424 ఓసీ ముస్లింలు ఉన్నారు. మొత్తం ఓసీలు 15. 46శాతంగా ఉన్నారు. అయితే ప్రస్తుత తెలంగాణ జనాభా 4. 3 కోట్లు ఉందని అనేక గణాంకాలు చెప్తుంటే 3. 70 కోట్లకే పరిమితమైన సర్వేను సమగ్రంగా ఎట్లా పరిగణిస్తారు అనే వాదన బలంగా వినపడుతుంది. దాదాపు 60 లక్షల జనాభాను ఈ సర్వే లెక్కలోకి తీసుకోలేదు అన్నది విమర్శ. తమ సంఖ్యను దురుద్దేశంతో తగ్గించినట్లు వివిధ కులాలు ప్రభుత్వంపై దుమ్మెత్తి పోస్తున్నాయి. ముఖ్యంగా మొన్నటి వరకు ఓసీలుగా ఉన్న 10శాతం ముస్లింలను ఏ ప్రాతిపదికన బీసీలలో కలిపారు అని బీసీ వర్గాలు ప్రశ్నిస్తున్నాయి. బీసీ వర్గాలకు ఈ చర్య తీవ్ర నష్టం చేస్తుందని బీసీ నాయకులే అంటున్నారు. ఈ సర్వే సామాజిక సమస్యలకు పరిష్కారం చూపుతుందా లేక కొత్త సమస్యలను తెచ్చిపెడుతుందా అన్నది వేచి చూడాల్సిందే. ఈ సర్వే ఫలితాల ద్వారా కొన్ని సామాజిక సమస్యలు తలెత్తవచ్చు. ముఖ్యంగా సర్వే ఫలితాల వల్ల అన్ని రాజకీయ పార్టీలు కుల –ఆధారిత రాజకీయాలకు ప్రాముఖ్యత ఇచ్చే అవకాశం ఉంది. వివిధ కులాలు వారి వారి సంఖ్య ఆధారంగా ఎక్కువ ప్రాతినిధ్యాన్ని, ప్రయోజనాలను కోరుతున్నాయి. మరి కొన్ని కులాలు మమ్మల్ని విస్మరిస్తే మా సంగతి చెప్తాం అని హెచ్చరించే అవకాశం ఉంది. అలాగే సర్వే సమాచారం నిర్దిష్ట సమూహాలకు రిజర్వేషన్లను కోటాలను పెంచాలన్న డిమాండ్లకు దారితీయవచ్చు. తద్వారా తాము కూడా వెనుకబడి ఉన్నామని భావించే ఇతరులలో ఆగ్రహాన్ని సృష్టించే అవకాశం ఉంది. సర్వే ఫలితాలు సామాజిక అశాంతికి కూడా దారితీయవచ్చు. ప్రత్యేకించి కొన్ని కులాలు తక్కువగా లెక్కించబడ్డామని భావించే అవకాశం ఉంది. ఇప్పటికే ఎస్సీ వర్గాల నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బీసీ వర్గాలు కూడా తమ సంఖ్య 51 శాతంగా ఉంటే 46శాతానికి తగ్గించారు అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా బీసీ జనాభాలో కొన్ని కులాలను టార్గెట్ చేసి తగ్గించారు అనే చర్చ జరుగుతోంది. ముదిరాజ్, మున్నూరు కాపు, యాదవులు, గౌడలు, పద్మశాలిలు, ఎంబీసీల సంఖ్య ఎక్కువగా ఉన్నప్పటికీ తగ్గించారు అనే చర్చ జరుగుతోంది. అందుకే బీసీ జనాభా దాదాపు 40లక్షల వరకు లెక్కలోకి తీసుకోలేదు అనే వాదన జరుగుతున్నది. బీసీలలో మున్నూరు కాపులు రెండవ అతిపెద్ద సంఖ్య అని సమగ్ర కుటుంబ సర్వే తేల్చింది. 28 లక్షల సంఖ్యను 13 లక్షలకు తగ్గించారు అని ఆ సంఘ నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉత్తర తెలంగాణలో ఈ వర్గం ఓట్లే 13 లక్షలు ఉంటే తెలంగాణ మొత్తం జనాభాలో 13 లక్షలుగా ఎట్లా పరిగణిస్తారు అని ప్రశ్నిస్తున్నారు. ఈ సామాజిక వర్గం బీజేపీకి అండగా ఉందని, అందుకే ఉత్తర తెలంగాణలో బీజేపీ ఏడు ఎమ్మెల్యే సీట్లు, నాలుగు ఎంపీ సీట్లు గెల్చుకుందని, ఆ కోపంతోనే అధికార పార్టీ ఈ వర్గాన్ని టార్గెట్ చేసి ఉంటుందని విమర్శకులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇలా సర్వే ఫలితాలు అనేక వర్గాలను ఆందోళనకు, అభద్రతా భావానికి గురిచేస్తున్నాయి. ఈ పరిస్థితిలో ప్రభుత్వం చొరవ చూపాలి. సర్వే ఫలితాలు ఖచ్చితంగా, పారదర్శకంగా ఉన్నాయని, వాటి –ఆధారంగా విధాన రూపకల్పన చేయవచ్చని ప్రభుత్వం నిర్ధారించాలి. ఈ విషయంలో పౌర సమాజ సంస్థలు, వివిధ కుల సంఘాల నాయకులు, అట్టడుగు వర్గాలతో సహా వివిధ వాటాదారులతో ప్రభుత్వం తప్పనిసరిగా సమగ్ర సంభాషణలో పాల్గొనాలి. అఖిలపక్షం ఏర్పాటు చేసి అనుమానాలను నివృత్తి చెయ్యాలి. అంతిమంగా, తెలంగాణలోని సంక్లిష్ట సామాజిక దృశ్యం నేపథ్యంలో సర్వే ఫలితాల్ని అర్థం చేసుకుని, అన్వయించగల ప్రభుత్వ సామర్థ్యం పైనే కుల గణన విజయం ఆధారపడి ఉంటుంది. అందరికీ సమానత్వాన్ని, సమ న్యాయాన్ని ప్రోత్సహించడానికి కులగణన సర్వే ఫలితాలను ఉపయోగించుకుంటే తెలంగాణకు మేలు జరుగుతుంది. అట్లా కాకుండా గత ప్రభుత్వం లాగా ఈ సర్వే ఫలితాలను ఫక్తు రాజకీయాలకు వాడుకుంటే ఫలితాలు కూడా అట్లనే ఉంటాయి. నేటి తెలంగాణ ప్రజలు అనునిత్యం పాలకుల చర్యలను గమనిస్తున్నారు. గుర్తు పెట్టుకుంటున్నారు. సమయం వచ్చినప్పుడు తడాఖా చూపిస్తున్నారు.